ప్రజాశక్తి

ఆదివారం 1 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● మంత్రి కొల్లు రవీంద్ర ● మంగినపూడి బీచ్‌లో యోగాసనాలు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ప్రతిరోజూ యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్దఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రితోపాటు ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితరులు పాల్గొని యోగా ప్రియులను ఉత్సాహపరిచారు. పచ్చని తివాచీపై యోగ అనే ఆంగ్ల అక్షరాలతో ఏర్పాటు చేసిన అక్షరాకతులలో కూర్చోబెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుండి అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష, పోతన శాస్త్రి సూచనలు చేస్తూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కలెక్టర్ డికె బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు మాట్లాడారు. ఇద్దరు యోగా శిక్షకులను మంత్రి, జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కే చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఏఎస్పీలు సత్యనారాయణ, వివి నాయుడు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకష్ణ, కుంచె నాని, మోటమర్రి బాబా ప్రసాద్,గొర్రెపాటి గోపీచంద్ ,కాగిత వెంకటేశ్వరరావు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

నత్తనడకన బుడమేరు పనులు

● సిసి వాల్ నిర్మాణంపై నిర్లక్ష్యం
● మంత్రి ఆగ్రహం ● కాంట్రాక్ట్ కంపెనీకి నోటీసులు
● మళ్లీ వర్షాలతో భయాందోళనల్లో ప్రజలు

ప్రజాశక్తి - జి.కొండూరు : వేలాది మందిని కష్టాలపాలు చేసిన బుడమేరు మరమ్మతు పనులు నత్తనడకన సాగుతున్నాయి. మళ్లీ వర్షాకాలం వస్తుండడంతో అసలు పనులు పూర్తవుతాయా లేదా అన్న సందేహం కలుగుతోంది. అంతేగాక ఎక్కడ మళ్లీ వరద తమను ముంచెత్తుతుందోనన్న ఆందోళన ప్రజలను వెన్నాడుతోంది. గత ఏడాది కురిసిన వర్షాలకు బుడమేరు కాల్వకు వరద నీటి ప్రవాహం ఎక్కువగా రావడంతో ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శాంతినగర్ వద్ద మూడు చోట్ల గండ్లుపడ్డాయి. దీంతో వరద మొత్తం విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. కనీవినీ ఎరుగని రీతిలో ఆస్తి నష్టం, ప్రాణనష్టం మిగిలింది. అకస్మాత్తుగా వచ్చిన వరదలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ నిద్రలేని రాత్రులు గడిపారు. ఈగండ్లను జోరు వర్షంలో యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తాత్కాలికంగా పూడ్చింది. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గండ్ల పూడ్చివేత పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. వరదలు తగ్గుముఖం పట్టిన తర్వాత కూడా కొన్నాళ్ల హడావిడి చేశారు. అయితే ఆ తర్వాత ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. గండ్లు పూడ్చిన ప్రదేశంలో మళ్లీ నీరు లీకవటంతో ఇంజినీరింగ్ నిపుణులు అక్కడ సిసి వాల్ నిర్మించాలని నిర్ణయించారు. రూ.23 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ వరదలు వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా సిసి వాల్ నిర్మాణం మాత్రం పూర్తికాలేదు. అనుకోకుండా రుతుపవనాలు కూడా మేలోనే వచ్చేసాయి. వర్షాలు కురవడం కూడా మొదలయ్యాయి. కానీ సిసి వాల్ నిర్మాణం మాత్రం నత్తనడకతో పోటీపడుతోంది. వర్షాలు జోరందుకుంటే దాని నిర్మాణ పనులు ముందుకు సాగడం కష్టం. ఇప్పటికే వాతావరణ శాఖ ఈ ఏడాది వర్షాలు ముందుగానే వస్తాయని, ఎక్కువగా ఉంటాయని ప్రకటనలు చేయడం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కడ బుడమేర మళ్లీ తమను ముంచుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎనిమిది నెలల నుండి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించి తీరా వర్షాకాలం వచ్చిన తర్వాత హడావుడి చేస్తున్నారా అంటూ ప్రజలు మండిపడుతున్నారు. సిసి వాల్ నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయని సాక్షాత్తూ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడే చెప్పడం గమనార్హం. గత ఏడాదిలాగా వర్ష ప్రభావం ఎక్కువగా ఉంటే ఎగవు నుంచి వచ్చే వరదలు మళ్లీ నగరం వైపువెళ్లే అవకాశాలు ఉంటాయి. గతాడాది వరద బీభత్సాన్ని తలుచుకుంటేనే విజయవాడ నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. భారీ వర్షాలు మళ్లీ వస్తే తమ పరిస్థితి ఏమిటని వణికిపోతున్నారు.

బుడమేరు పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నిమ్మల

బుడమేరు కట్టకు గండ్లుపడిన ప్రాంతాన్ని శుక్రవారం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నత్తనడకన పనులు సాగడంపై కాంట్రాక్టు ఏజెన్సీకి నోటీసులు జారీ చేశామన్నారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేసేలా మిషనరీ, మ్యాన్ పవర్ పెంచుకోవాలని, మూడు షిఫ్టుల్లో రాత్రి పగలు పనులు చేయాలని ఆదేశించారు. రోజువారీ వర్క్ షెడ్యూల్ వేసుకొని ఎప్పటికప్పుడు పనులు పురోగతిని సమీక్షించాలని ఆదేశాలు జారీచేశారు.

నేటి నుండి షాపుల వద్ద రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కార్డుదారులకు రేషన్ షాపుల వద్దనే సరుకులను పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కృష్ణాజిల్లాలో ప్రస్తుతం ఉన్న 1059 షాపుల ద్వారా ప్రజలకు నిత్యావసరాలు అందించనున్నారు. తమకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ దుకాణం వద్ద నుంచైనా రేషన్ పొందే సదుపాయం కల్పించారు. ప్రతినెలా 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 8 నుండి 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు కార్డుదారులు చౌకధరల దుకాణాల వద్దనే రేషన్ పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నారు. అలాగే ప్రతి నెలా 1 నుండి 5వ తేదీ వరకు మధ్యాహ్న 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో 65 ఏళ్ల పైబడిన సభ్యులు, వికలాంగుల ఇళ్ల వద్దకే డీలర్లు ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న చౌకధరల దుకాణాలను రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారుల తనిఖీ చేశారు. షాపులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ యాప్‌లో నమోదు చేశారు. అలాగే తూనికలు, కొలతల శాఖల అధికారుల ద్వారా అన్ని షాపుల్లోని కాటాలను, ఈ-పాస్ మెషీన్ల తనిఖీ పూర్తి చేశారు. ఇప్పటికే షాపుల వద్దకు దాదాపు 7200 టన్నుల బియ్యం, 200 టన్నుల పంచదార చేర్చారు. కార్డుదారుడికి ఏదైనా అసౌకర్యం కలిగితే ఫిర్యాదు చేసేందుకు ప్రతి చౌకధరల దుకాణం వద్ద షాపు, డీలర్ వివరాలు, ఫిర్యాదుతీసుకునే సంబంధిత అధికారుల వివరాలతో కూడిన సమాచార బోర్డులను ఏర్పాటు చేశారు.

జాబ్ మేళాకు 142 మంది హాజరు

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం ఎన్టీఆర్ వికాస ఉద్యోగ మేళా జరిగింది. దీనిలో పది కంపెనీలు పాల్గొనగా, 142 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపికయిన అభ్యర్థులు 69 మంది, షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు 20 మంది ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, విజయవాడ ఎపిఎస్ఎస్‌డిసి డిఎస్‌డిఒ, ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని

4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి

● వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని పిలుపు

ప్రజాశక్తి - గన్నవరం : 'జూన్ 4న ర్యాలీలు చేయకుండా ముందస్తు అరెస్టులతో పోలీసులు అడ్డుకునే అవకాశం ఉంది... ప్రతి నాయకుడు, కార్యకర్త ఒకటే ఆలోచించండి.. పోలీసులు మనకేమీ చుట్టాలు కాదు.. వారికి ఈ మూడు రోజులు దొరక్కుండా తిరగాలి... భయపడి పోలీసులకు దొరికిపోయి ఫొటోలకు ఫోజులిచ్చే పనులు చేయకండి.. జూన్ 4న గన్నవరంలో జరిగే 'వెన్నుపోటు దినం' ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనాలి..'' అని వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. శనివారం గన్నవరంలోని వైసిపి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులతో ఆయన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ... వంశీని అక్రమంగా అరెస్టు చేసి 100 రోజులు జైల్లో పెట్టిన దానికి, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా జూన్ 4న గన్నవరంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోవడం, లేనప్పుడు కుంగిపోవడం కాకుండా ఉత్సాహంగా శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, వైసిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జి దేవభక్తుని సుబ్బారావు, మాజీ ఎంఎల్‌ఎలు సింహాద్రి రమేష్, ఉప్పాల రాము, వైసిపి (మిగతా 2లో)

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి : లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: ఊపిరితిత్తులు, క్యాన్సర్ వ్యాధులకు కారణమైన పొగాకు, గుట్కా, ఖైనీ వంటి మత్తుపదార్థాల నుండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరిని చ్కైతన్యవంతులను చేసి పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో వైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పొగాకు వల్ల కలిగే నష్టాల పై ముద్రించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఆవిష్కరించారు. నేను సైతం ఎన్‌టిఆర్ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా మారుస్తానని, సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో సంతకం చేసి సంచార వాహనాన్ని ప్రారంభించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం లక్ష్మీ నరసింహం, డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని,

ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్, నవజీవన్ బాల భవన్ ఇడి ఫాదర్ తంబి, ప్రొగ్రాం మేనేజర్ శేఖర్, కోఆర్డినేటర్ జాకబ్ రాజు పాల్గొన్నారు.

నేటి నుండి సిపిఎం కృష్ణాజిల్లా రాజకీయ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సిపిఎం కష్ణాజిల్లా రాజకీయ శిక్షణా తరగతులు జూన్ 1, 2, 3 తేదీల్లో హనుమాన్ జంక్షన్లోని ఏలూరు రోడ్డులో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగుతాయని పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తెలిపారు. ఈ తరగతులకు 200 మంది వరకూ హాజరవుతారని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.రాంభూపాల్, రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట్రావు తదితరులు హాజరై వివిధ అంశాలను బోధిస్తారని తెలిపారు. సిపిఎం బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

కర్మల భవనాలకు మరమ్మతులు : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని కర్మల భవనాలన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశించారు. ఆయన శుక్రవారం అయోధ్య నగర్, సత్యనారాయణపురం, జిఎస్ రాజు రోడ్ పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జి.ఎస్ రాజు రోడ్‌లో గల పాత కర్మల భవనంను కూల్చేసిన తరుణంలో నూతన కర్మల భవనం నిర్మించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అయోధ్య నగర్ లో గల అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన సిపి రాజశేఖరబాబు

ప్రజాశక్తి-విజయవాడ : డిజిపిగా పూరిస్థాయి బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను శనివారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డిజిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే డిసిపిలు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, కె.ఎం. మహేశ్వరరాజు తదితరులు డిజిపిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు జట్టి గురునాథం, పేర్ని కష్ణమూర్తి, వైసిపికి చెందిన జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వంశీని అంతమొందించేందుకు కుట్ర : పేర్ని నాని

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌ను జైల్లో పెట్టి అంతమొందించడానికి కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని పేర్ని నాని ఆరోపించారు. గన్నవరం వైసిపి కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గన్నవరం నియోజకవర్గంలో వంశీమోహన్‌తో పాటు పార్టీకి అండగా నిలిచిన నేతలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగిందన్నారు. వీరిపై ఇష్టారాజ్యంగా అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపించిందన్నారు. వంశీమోహన్‌పై ఇప్పటివరకు 11 కేసులు నమోదు చేసిన ప్రభుత్వం 116 రోజులుగా జైలు నుండి బయటకు రాకుండా వేధింపులకు గురిచేస్తోందన్నారు. కనీస మానవత్వాన్ని మరిచి ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన వంశీమోహన్‌ను జైలులోనే అంతమొందించే విధంగా ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. ఆయన సతీమణి పంకజశ్రీ చేస్తున్న న్యాయ పోరాట ఫలితంగా వంశీమోహన్‌కు ఆయుష్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించే విధంగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. వంశీమోహన్ విషయంలో చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ దిగజారి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అదే చంద్రబాబు జైలుకు వెళ్తే అన్ని రోగాలు గుర్తుకువస్తాయని, అచ్చంనాయుడు జైలుకు వెళ్లకముందే ఫైల్స్ బయటపడతాయని ఎద్దేవా చేశారు. మరో నెల రోజుల తర్వాత నియోజకవర్గ రాజకీయాల్లో వంశీమోహన్ క్రియాశీలకంగా వ్యవహరించనున్నట్లు స్పష్టం చేశారు.

గౌరవప్రద జీవితానికి ఎన్‌టిఆర్ భరోసా

జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ : పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని బందావన్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. **పెన్షన్ పంపిణీ చేసిన కలెక్టర్, విఎంసి కమిషనర్**

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి శనివారం విజయవాడ అర్బన్, సత్యనారాయణపురంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-విజయవాడ : ఉద్యోగ విరమణ చేసిన ఎనిమిది మంది పోలీస్ అధికారులను అడ్మిన్ డిసిపి కె.జి.వి.సరిత శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో సిఎస్‌బి ఎస్ఐ సిహెచ్ శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ఎస్ఐ బిఈ వెంకటేశ్వరరావు, సిఎస్ఆర్ రిజర్వ్ ఎస్ఐ ఎస్ సత్యనారాయణ, పటమట పిఎస్‌లోని అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ కెవిఎల్‌నారాయణ, రెండో ట్రాఫిక్ పిఎస్ అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ సయ్యద్ రియాజ్‌ద్దీన్, తిరువూరు అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వరరావు,. సౌత్ ఎసిపి ఆఫీసు హోమ్‌గార్డ్ బక్కా శ్రీనివాసరావు, వన్‌టౌన్ హోంగార్డు కొల్లూరి నాగేశ్వరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ సునీత, ఎఆర్ ఎసిపి డి. ప్రసాదరావు , వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

విఎంసి స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ లత

ప్రజాశక్తి-విజయవాడ : పిల్లల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ కెఎన్‌బిఎస్ లత అన్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా వేసవి క్రీడా శిక్షణలో పాల్గొన్న బాల బాలికలకు ముగింపు కార్యక్రమంలో గురు నానక్ కాలనీ, స్విమ్మింగ్ పూల్ నందు ఈత పోటీలు నిర్వహించి, ప్రతిభావంతులకు డాక్టర్ కెఎన్‌బిఎస్ లత, స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లత మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణలో భాగంగా మే 1 నుండి 31వ తేదీ వరకు విఎంసి వేసవి శిక్షణ కేంద్రాలలో స్కేటింగ్, షటిల్ బ్యాట్మెంటన్, స్విమ్మింగ్, వంటి క్రీడల్లో శిక్షణ ఇచ్చారని చెప్పారు. గురునానక్ కాలనీలో గల స్విమ్మింగ్ పూల్‌లో ఈతల పోటీలను, సీనియర్స్, జూనియర్స్‌గా విభజించి రెండు విభాగాలుగా నిర్వహించి 12 మంది ప్రతిభావంతులకు పతకాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ చిన్నారుల కోసం నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ఈకార్యక్రమంలో మెడల్స్ స్పాన్సర్ అరుణ, పూల్ ఇంచార్జి అప్పారావు, స్విమ్మింగ్ కోచ్లు కుసుమ, గౌతమ్, బహుధుర్ పాల్గొన్నారు.

అభివద్దే ప్రధాన లక్ష్యం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం అభివద్ధికి కీలకమైన పర్యాటకం, మచిలీపట్నం పోర్టు, పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర శనివారం మచిలీపట్నంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంగినపూడి బీచ్‌ను ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనేపథ్యంలో జూన్ 5 నుంచి 8వ తేదీ వరకు మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, డిఆర్‌ఓ కే చంద్రశేఖరరావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, ఐశ్వర్య గ్రాండ్ అపార్ట్‌మెంట్, ఎ-బ్లాక్, ఫ్లాట్ నెం.207 నివాసి షేక్ జువారియ అఫ్రీన్ D/o మొహమ్మద్ బాష అను నాకు భారత ప్రభుత్వం వారు **A6745688** నంబర్ గల పాస్‌పోర్టును మంజూరు చేశారు. ఇటీవల పశ్చిమ ఇబ్రహీంపట్నం నుండి ఇబ్రహీంపట్నం వెళ్తుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ పాస్‌పోర్ట్ ఎక్కడో జారిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ నంబర్ **8309370284** ను సంప్రదించగలరు.

యోగాతో అన్నదాతకు మానసిక ఆరోగ్యం : డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకొని ఆరోగ్య సిరుల పంటను పొందేందుకు యోగా, ధ్యాన సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన రైతన్నల థీమ్ యోగా యోగా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ : సింగ్ నగర్ సెంట్రల్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో 62వ డివిజన్ ప్రకాష్ నగర్ కు చెందిన 14 కుటుంబాలకు చెందిన ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శనివారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వాంబే కాలనీ, న్యూ రాజరాజేశ్వరి పేట, రాజీవ్ నగర్, అజిత్ సింగ్ నగర్, శాంతినగర్ తదితర ప్రాంతాలలోని వేలాది కుటుంబాల వారికి శాశ్వత ప్రాతిపదికన పూర్తి హక్కుతో కూడిన రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నందమూరి నగర్ ,అజిత్ సింగ్ నగర్, గిరిపురం తదితర ప్రాంతాల్లో ఎన్యూమరేషన్ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి డైరెక్టర్ ఘంటా కష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు జలకం తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక 27వ డివిజన్ గులాబీ తోట ఘనపతి వీధి, 28 డివిజన్ పునూరి సుబ్బారామి రెడ్డి నగర్‌లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ బొండా ఉమా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నవనీతం సాంబశివరావు, కార్పొరేటర్ వీరమాచినేని లలిత, డివిజన్ అధ్యక్షులు దాసరి జయరాజు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామం, 6వ వార్డుకు చెందిన చింతలపూడి వి.ఎన్.లక్ష్మీ D/o రఘు రంగారావుకు చెందిన పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్, మార్కుల లిస్ట్ అవనిగడ్డలోజిరాక్స్ తీయించుకుని వస్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌కు అందజేయగలరు. లేదా సెల్ నెంబర్ **9491543767** కు ఫోన్ చేసి తెలిపిన ఎడల తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
వి.ఎన్.లక్ష్మీ, తండ్రి : రఘురంగారావు, 6వ వార్డు, అవనిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం. సెల్ : 9491543767

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.16/2024 In O.S.66/2018
Between:
సత్తి అప్పారెడ్డి ...DHR
మరియు
బలసాని రమణమ్మ అండ్ అదర్స్ ...JDR's
To,
1 : బలసాని రమణమ్మ,
W/o. (లేటు) బలసాని కృష్ణ, వయసు 48 సం॥లు, S.C. కాలనీ, లింగాలపాడు గ్రామం, నందిగామ మండలం, కృష్ణా జిల్లా.
2 : బలసాని కిరణ్,
S/o. (లేటు) కృష్ణ, వయసు 30 సం॥లు, S.C. కాలనీ, లింగాలపాడు గ్రామం, నందిగామ మండలం, కృష్ణా జిల్లా.
3 : బలసాని పవన్,
S/o. (లేటు) కృష్ణ, వయసు 28 సం॥లు, S.C. కాలనీ, లింగాలపాడు గ్రామం, నందిగామ మండలం, కృష్ణా జిల్లా.

పై E.P.16/2024 లో DHR గారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున **ది. 25-6-2025 న ఉదయం 10.30 ని॥లకు** మీరు తూర్పు గోదావరి జిల్లా అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేని పక్షంలో మీ పరోక్షంలో కోర్టువారు తగునిర్ణయం తీసుకుందురని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
R.V.G. పట్నాయక్
వాది తరపు అడ్వకేట్
అనపర్తి, తూ॥గో॥ జిల్లా.
అనపర్తి
ది.31-05-2025

పొలం డాక్యుమెంట్ (దస్తావేజులు) పోయినది

కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన తంగెళ్ళమూడి వెంకటేశ్వర్లు (లేట్) (తండ్రి) నర్సయ్య పేరుతో గల పొలం దస్తావేజు పోయినది. భౌతికంగా లేని నా తండ్రి తంగెళ్ళమూడి వెంకటేశ్వర్లు పేరుతో గొట్టుముక్కల రెవిన్యూ లోని సర్వే నెంబర్ 325/2 లో 1 ఎకరం వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమికి సంబంధించి తంగెళ్ళమూడి వెంకటేశ్వర్లు పేరుతో కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 729/1995 లో రిజిస్టర్ కాసాగింది. పైన పేర్కొన్న తంగెళ్ళమూడి వెంకటేశ్వర్లు పేరుతో గల పొలం దస్తావేజు పోయినది. ది.20.05.2025 వ తేదిన తంగెళ్ళమూడి వెంకటేశ్వర్లు కొడుకునైన తంగెళ్ళమూడి నాగేశ్వరరావు అనే నేను గొట్టుముక్కల గ్రామం నుండి దస్తావేజు ను జిరాక్స్ తీయించటం కోసం బైక్ పై కంచికచర్ల వస్తుండగా మార్గమధ్యంలో బైక్ ట్యాంక్ కవర్లో ఉంచిన దస్తావేజు పోయినది. పై పేరుతో, నెంబర్ గల పొలం ఒరిజినల్ దస్తావేజు దొరికిన వారు ,9394030469 నెంబర్ కు సమాచారం అందించగలరు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : విజయవాడ.
E.P. No. 96/2022 in O.S. No. 673/2012
Between :
Morla Chandramma ..... D.Hr.
Vs
1.Chitti Babu
2. Chimma Vijaya Lakshmi .... JDrs

పై నెంబరు ఇ.పి. బాకీ క్రింద యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థి ది. 17-06-2025 వ తేదీన ఉదయం 10-30 గం. లకు పై కోర్టులో వేలం వేయబడును. పాడుకొనదలచిన వారు కోర్టులో హాజరై ముందుగా వేలం షరతులను తెలుసుకొని, వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు :
Building bearing D.No. 18-7-76, Opp. Six Pumps Street, Kaleswara pet, 100 Sq. yards, Vijayawada consists of Ground Floor and First floor (Iron sheets Roof) being bounded by:
East : Poola Kotaiah House
South : Six Pumps Road,
West : Nagabhushanamma House Property
North : Goli Venkateswarlu House.
D.H.R. Value : Rs. 20,00,000/-
Ameena Value : Rs. 18,00,000/-
వాయిదాతేది: 17-6-2025
K.V.Raghava Rao,
Advocate, Vijayawada-2
Cell: 98482 58876

పశు వైద్య విద్యార్థుల ఉన్నతికి కృషి : ఎంఎల్ఎ

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక యన్‌టిఆర్ పశు వైద్య కళాశాలలో శనివారం కళాశాల 15వ వార్షిక దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్, ప్రొఫెసర్ పి.వి.యెస్. కిషోర్ మాట్లాడుతూ కళాశాల ఉన్నతికి తోడ్పడుతున్న అందరిని అభినందనలు తెలియజేస్తూ మరింత ఉన్నతికి కృషి చేస్తామన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ శాస్త్ర సంబంధ విషయాలలో నైపుణ్యం సాధించడం ద్వారా భవిష్యత్తులో వృత్తిపరమైన విజయాలు సాధించవచ్చని, పశు వైద్య విద్య అభ్యసించడం వల్ల మంచి ఫలితాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్, విద్యార్థి సంబంధ అధికారి జెవి రమణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడలు సాంస్కతిక రంగాల్లో ప్రవేశం పొందడం ద్వారా వికాసం పొందవచ్చని అన్నారు. విశ్వవిద్యాలయ డీన్, ప్రొ. కే. వీర బ్రహ్మయ్య మాట్లాడుతూ వృత్తి సంబంధమైన విషయాలలో పరిణితి సాధించడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు విద్యార్థినులకు బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందికి క్రీడలు సాంస్కృతిక విభాగాల్లో పలు బహుమతులు అందజేశారు. శ్రీ.పి.ఎ. కొండలరావు అత్యధిక అటెండన్స్ బహుమతిని 2023-2024 విద్యా సంవత్సరంగాను చైత్ర మంజీర కరణం (ఇంటెర్న్షిప్), చింతాడ తిరుమల (నాల్గవ సంవత్సరం), కొగంటి యశ్వంత్ (తతీయ సంవత్సరం), శంఖుల షణ్ముకేశ్వర్ (ద్వితీయ సంవత్సరం), బండి నాగ పావని (మొదటి సంవత్సరం) పొందారు. కళాశాల ఛాంపియన్లుగా విధ్యార్థి విభాగంలో జి. శివ ప్రసాద్, విధ్యార్థిని విభాగంలో యం. సుకన్య, ఓవరాల్ చాంపియన్స్ గా 2021 బ్యాచ్ విధ్యార్థులు తమ ప్రతిభను చాటారు. కళాశాల అసోసియేట్ డీన్, ప్రొ. పి.వి.యెస్. కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. సిహెచ్. వెంకట శేషయ్య, విద్యార్థి సంబంధ వ్యవహారాల అధికారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు బి. కృష్ణ దీపిక, ప్రొఫెసర్లు డా శ్రీనివాస కుమార్, డా అనిల్, డా మస్తాన్ బి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై మాట్లాడుతున్న అధికారులు

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని డిఆర్‌సిడిఓఎ జ్యోతి రాణి అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భద్రిరాజుపాలెం లో శనివారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. రైతులతో నిర్వహించిన సమావేశంలో జ్యోతిరాణి, డిఆర్‌సి ఏవో పద్మ, ఏడి ఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి జి. నాగేశ్వరరావు,ఉద్యాన శాఖ అధికారి చందు జోసెఫ్ సుందరం, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం నుంచి జి కృష్ణవేణి పాల్గొని వ్యవసాయంలో మెలకువలు రైతులకు వివరించారు. పంటలలో అధిక దిగుబడి పొందడానికి విత్తన శుద్ధి, మట్టి నమూనా పరీక్షలు, పచ్చి రొట్ట విత్తనాలు మొదలైనవి ముందుగా రైతులు సరి చూసుకోవాలన్నారు. ప్రకతి వ్యవసాయంపై రైతుల దష్టి సారించి రసాయనాల ఎరువులు వాడకం తగ్గించాలని, వ్యవసాయంలో డ్రోన్లను పెంచాలన్నారు.

కిశోర బాలికలకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి బిజెఆర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో కిషోర వికాసం సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు ఆర్థిక నిర్వహణ పొదుపు గురించి ఐసిడిఎస్ పిడి ఎం రాణి వివరించారు. అనంతరం కిశోర బాలికలకు శానిటరీ ప్యాడ్స్, కిట్స్ అందించారు. ఐసిడిఎస్ సిడిపిఓ కె బేబీ సుకన్య, సూపర్వైజర్ జి విజయలక్ష్మి, అంగన్‌వాడీసిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలూ ముఖ్యం : ఎస్‌పి

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థి దశలో చదువు ఎంత ప్రాముఖ్యత కలిగినదో అలాగే క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉంటాయని జిల్లా ఎస్పీ.ఆర్. గంగాధరరావు అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో కష్ణాజిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, పర్యవేక్షణలో డిఎస్‌డిఓ ఝాన్సీ లక్ష్మి తోడ్పాటు తో 45 రోజులపాటు నిర్వహించిన ఉచిత వేసవికాలం బాస్కెట్ బాల్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసాయి. ఈ శిక్షణా తరగతులకు మొత్తం 110 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. వారందరికీ హెడ్ కానిస్టేబుల్ సుధీర్ ప్రత్యేక చొరవతో అత్యుత్తమ శిక్షణ, ఆటలో మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చదువుతోపాటు సమానంగా క్రీడలను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఏదో ఒక క్రీడలో మంచి నైపుణ్యం సంపాదించి అత్యుత్తమ ప్రతిభావంతులుగా తయారవ్వాలన్నారు. ఆట ఎలా ఆడామనేది ముఖ్యంకాదని, ఎంత ప్రావీణ్యం కలిగి ఆడామనేదే ముఖ్యమన్నారు. కనుక ఏ క్రీడ అయినా దానిలో ఉన్న మెలకువలను తెలుసుకున్నప్పుడే అది సాధ్యమని కనుక ఏకాగ్రతతో మనం నేర్చుకోవాలన్నారు. 45 రోజులపాటు వేసవి శిక్షణ తరగతులలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. బాస్కెట్‌బాల్ శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులందరికీ జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి వారందరికీ అభినందనలు తెలిపారు. తదుపరి విద్యార్థులందరికీ డెర్మటాలజిస్ట్ అండ్ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్.ఉస్మా కంఠమనేని ఎండి, డివిఎల్ టీ షర్టులను స్పాన్సర్ చేయగా వాటిని ఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

సినీనటుడు కృష్ణ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : సినిమా రంగంలోనే సూపర్ స్టార్ కృష్ణకు ప్రత్యేక గుర్తింపు దక్కిందని న్యాయవాది తిరివిధి వెంకయ్య అన్నారు. గన్నవరంలోని బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సినీ హీరో కృష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య పాల్గొని కేకును కట్ చేశారు. అనంతరం చర్మ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య, టిడిపి నిడమర్తి నాగేశ్వరరావు, ప్రముఖ డాక్యుమెంటరీ రైటర్ కెవిఆర్ కిషోర్, కుంట ముక్కల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

పామర్రులో...

కంకిపాడులో...

ప్రజాశక్తి - పామర్రు : జమీగొల్వేపల్లి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా శనివారం ఉపాధ్యాయురాలు పి. పద్మావతి విద్యార్థులకు వేమన,సుమతీ, శతక పద్యాలు, పంచతంత్ర నీతి కథలపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్యాలు,నీతి కథలు ద్వారా విద్యార్థులలో ఆలోచనాశక్తి, ఊహాశక్తి, సజనాత్మకత, సమాజంపట్ల బాధ్యత పెరిగి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి వి.నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు. పామర్రు శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య మీద డిబేట్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు లెక్కలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి యం. ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు శాఖ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కథలు చదివి వినిపించడం, పుస్తక పఠనం చేయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైల్వే సూపర్నెంట్ కటికల రాంబాబు విద్యార్థులకు దేశభక్తి ప్రబోధిస్తూ జాతీయ జెండా గురించి వివరించారు. గ్రంధాలయ నిర్వహకులు సిహెచ్ రామకృష్ణ తెలిపారు.

భార్యాభర్తలపై దుండగుల దాడి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలోని కాలేఖాన్ పేటలో శనివారం తెల్లవారు జామున సుమారు మూడు గంటల సమయంలో ముసుగులు ధరించి గుర్తు తెలియని దుండగులు భార్యాభర్తలపై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కాలకాన్ పేటలో నివసించే సాయి ప్రసాద్, ఉషారాణి కుటుంబంపై జరిగిన దాడి స్థానికులను భయభ్రాంతులకు గురిజేసింది. నివాస ప్రాంతమంతా రక్తపు మడుగుల మారిపోయింది. సాయి ప్రసాద్ చేతి నరాలు కోసేయడంతో విపరీతంగా రక్తస్రావం జరిగింది. భర్త సాయి ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. భార్య ఉషారాణి మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. దాడి చేసింది ఎవరు? దాడికి గల కారణాలు ఏమిటి? అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు ఇనగదురుపేట సిఐ పరమేశ్వర తెలిపారు. దుండగులపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాలిక కుటుంబాన్ని ఆదుకుంటాం

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఫోన్ చేసి పరామర్శించారు. ఆమె బాధిత బాలికతో వీడియో కాల్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే తప్పని సరిగా శిక్షపడేలా చేస్తానని బాలిక కుటుంబానికి హామీ ఇచ్చారు.బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఇటువంటి దురాగతాలు మళ్లీ పునరావతం కాకుండా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వినూత్న ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పించాలని చల్లపల్లి నారాయణ రావు నగర్ లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కైతేపల్లి దాస్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే సౌకర్యాలను తెలియజేస్తూ బ్యానర్లు డప్పు వాయిద్యాలతో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఇలా ప్రచారం నిర్వహించడం ద్వారా ప్రవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు క్యూ కడుతున్నారన్నారు. శనివారం చల్లపల్లిలోని నారాయణరావు నగర్ ఎంపీపీ స్కూల్ పరిధిలో ప్రచారం చేయడం ద్వారా 22 మంది ప్రవేట్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను నారాయణరావు నగర్ ఎంపీపీ స్కూల్ లో చేరుటకు సమ్మతిని తెలిపారన్నారు. ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థుల తల్లిదండ్రులలో చైతన్యం కోసం ఇంతగా తాపత్రయ పడడం చూసి గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ రాధారాణి, దుర్గాప్రసాద్, డప్పు కళాకారుడు శ్రీనివాసరావు, తమ్మనప్రసాద్, కరిముల్లా, పాల్గొన్నారు.

డప్పు వాయిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న కైతేపల్లి దాస్ మాస్టర్

మహిళా చైతన్యంతోనే సమాజ ప్రగతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళలు వత్తి నైపుణ్యాల్లో పట్టు సాధించి, ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడు మాత్రమే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్.ఉష అన్నారు. కె.బి.ఎన్.కళాశాల అనుబంధ యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉష మాట్లాడుతూ మహిళ విజ్ఞానవంతురాలు అయితే ఆ కుటుంబం అంతా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా శక్తి ప్రగతికి దిక్సూచి అన్నారు. పేద, దిగువ మధ్యతరగతి వర్గాల మహిళలకు అనేక రకాల చేతివృత్తులతో పాటు భాషా నైపుణ్యాలు, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల కోసం 45కి పైగా కోర్సులను ఉచితంగా అందించామని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హై స్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలు కావడంతో పాటు అనేక రకాల ఆధునిక నైపుణ్యాలలో కూడా తప్పనిసరిగా నైపుణ్యం సాధించాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు చిన్నారులకు సర్టిఫికెట్లను అతిథులు అందించారు. పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ అందుకున్న కళాశాల అధ్యాపకుడు డాక్టర్ వి.టి.రామ్ పవన్‌ను అతిథులు ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పిఎల్.రమేష్, ఉమెన్ స్టడీ సెంటర్ కన్వీనర్ శ్రీదేవి పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

ప్రజాశక్తి - వన్ టౌన్ : శ్రీ కనక దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి కుటుంబంతో సహా శనివారం దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం, చిత్రపటం ప్రసాదం అందించారు.

మలబార్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న మోడల్స్, నిర్వాహకులు

మలబార్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. షోరూం నందు శనివారం ప్రత్యేక ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది. ఎంజి రోడ్డులో గల షోరూంలో మలబార్ వినియోగదారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం మాట్లాడుతూ ఈ.ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు , జాతి రత్నాభరణాలు ఉన్నాయని అన్నారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో, హుందాతనంతో కూడిన, నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణాలను ప్రదర్శనలో ఉన్నాయన్నారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం 'మైన్' ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు, వివాహ, పార్టీ సంబరాల కోసం 'ఎరా' అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి 'ప్రెష్యా' జాతిరత్నాభరణాల సముదాయం, ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, ఉన్నాయని అన్నారు .భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం 'స్టార్లెట్' పిల్లల ఆభరణాలు కూడా ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శన విజయవాడలో 31 మే నుండి 08 జూన్ వరకు 2025 నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.యామిని, డాక్టర్ జి.మృదుల, ఆర్ లికిత, కళా వర్మ, వి.గాయత్రి షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్‌టిఆర్ అవార్డు ప్రదానం

మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నటునిగా మాత్రమే కాక ప్రజాసేవలో అసమాన కీర్తి గడించిన పేదల పెన్నిధి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుజాతి చైతన్యదీప్తి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక, టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సాయంత్రం ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పి.బి.సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకల్లో భాగంగా ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్‌కు 'ఎన్టీఆర్ అవార్డు' బహూకరించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సామాన్యులకు చక్కటి వినోదాన్ని అందిస్తున్న సినిమా రంగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. సభాప్రారంభకులుగా విచ్చేసిన తెలుగు భాషోద్యమ నాయకులు, అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్, గౌరవ అతిథి విజయవాడ తూర్పు ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ నటనను ప్రశంసించారు. అవార్డు గ్రహీత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తనకు ఆరాధ్యుడు, ఆదర్శమూర్తి అన్నాడు. సీనియర్ రంగస్థల నటులు ఆచంట బాలాజీ నాయుడు, వైద్యులు యక్కటి సుధాకర్ బాబు, పి.రవిరాజు, జర్నలిస్ట్ ఘంటా విజయకుమార్, సామాజిక సేవకురాలు కొల్లా జయశ్రీ, విజయదుర్గాపావని, గుంటూరి రామరాజు, కవి సరికొండ నరసింహ రాజు తదితరులకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందించి సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎక్స్ రే అధ్యక్షులు కొల్లూరి మాట్లాడారు. సభలో సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సిరిపురపు పద్మజ జ్యోతి ప్రజ్వలనం చేయగా, గౌరవ అతిథిగా లయన్స్ గాట్ నాయకులు మూల్పూరి ఉపేంద్ర పేద కళాకారుల జీవితాల్లో వెలుగుకై స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. జివిఆర్ డయాబిటిక్స్ అధినేత కొండా వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ వైద్యులు సి హెచ్ మనోజ్ కుమార్, వాకర్స్ పూర్వపు గవర్నర్ నూకల సాంబశివరావు, ఆధ్యాత్మికవేత్త మాగంటి కుమారమ్మ, రచయిత్రి డాక్టర్ గిడుగు లక్ష్మీపతి అతిథులుగా ప్రసంగించారు. జానపద గేయాలు ఆలపించారు. సంస్థ కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు స్వాగతం పలుకగా, కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య వందన సమర్పణ చేసారు. సంస్థ బాధ్యులు కందికొండ రవికిరణ్, బ్రహ్మదేశం వసంత కుమార్ పర్యవేక్షించారు.

అధికారుల అండతో మహిళకు అన్యాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : సాక్షాత్తూ అధికారే ఓ మహిళపై దాడికి దిగాడు. పొక్లెయినర్‌తో ఓ ప్రయివేటు స్థలంలో ఇష్టారాజ్యంగా అధికారులు వ్యవహరించడమే కాకుండా సాక్షాత్తు ఎంఆర్ఓ, ఎంపిడిఓ సమక్షంలో స్థానిక ఎఎస్ఐ మహిళపై దౌర్జన్యానికి దిగాడు. బాధితుల కథనం ప్రకారం... మండల కేంద్రమైన విస్సన్నపేట - ఎ.కొండూరు రోడ్డులోని ద్వారకానగర్ కాలనీ, వైఎస్ఆర్ బొమ్మ వద్దగల ఆకులవారి వీధిలో వెంకట రమాదేవి అనే మహిళ నివాసం ఉంటున్నారు. తనకు వంశపారంపర్యంగా సంక్రమించిన స్థలంలో నిర్మాణం చేపడుతుండగా మార్చి నెలల్లో అదే వీధిలో నివాసం ఉండే రిటైర్డ్ ఉద్యోగులైన వెంపటి శ్రీకృష్ణ జనార్ధన్, రిటైర్డ్ టీచర్ అయిన అతని భార్య, కుమారుడు వేమన కలిసి అడ్డుకున్నారు. అంతటితో ఆగకుండా అక్కడే పనిచేస్తున్న తాపీ వర్కర్లపై దాడికి దిగారు. దీంతో పనులు నిలిపివేశారు. దీనికి కొద్ది రోజుల ముందుగా అదే ప్రయివేటు స్థలంలోని బోర్ వెల్‌కు సంబంధించిన పైను లైన్‌ను పంచాయతీ సెక్రెటరీ సమక్షంలో ధ్వంసం చేశారు. దీంతో స్థలానికి రక్షణగా గోడ నిర్మిస్తుండగా అడ్డుకున్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఫిర్యాదు స్వీకరించలేదు. ముఖ్యంగా స్థానిక ఎఎస్ఐ సదరు మహిళ పట్ల దుర్భాషలాడి స్టేషన్ నుంచి బయటకు పంపించేశారు. దీనిపై ఎంపిడిఒకు ఫిర్యాదు చేయగా ఆయన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి నిర్మాణం చేస్కోవచ్చని చెప్పారు. అయినా సదురు వ్యక్తులు దౌర్జన్యం ఆగలేదు. ఈ క్రమంలో స్థానిక తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా ఈ వ్యవహారాలతో తనకు సంబంధం లేదని, తానేమీ చేయలేనని చెప్పి ఫిర్యాదు స్వీకరించలేదు. దీంతో సదరు మహిళ నిర్మాణాన్ని నిలిపివేశారు. మే మొదటి వారంలో మరలా అదే వీధిలోని ఆకుల వెంకటేశ్వరరావు ఆయన కుమారులు రాజేష్, శ్రీనివాస్, మరికొందరిని వెంటబెట్టుకుని జనార్ధన్, ఆయన భార్య, కొడుకు వేమన మరోమారు దాడికి పాల్పడ్డారు. మహిళలని చూడకుండా రమాదేవిని, ఆమె అత్త మంగమ్మను దుర్భాషలాడారు. అధికారుల సమక్షంలోనే బెదిరింపులకు పాల్పడ్డారు. ఉన్నతాధికారులు కల్పించుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

డివైడర్‌ను ఢీకొన్న వ్యాన్

ప్రజాశక్తి - వత్సవాయి :

టోల్ గేటు డివైడరును ఢీకొన్న మినీ వ్యాన్ చిల్లకల్లు సమీపంలోని టోల్‌గేట్‌ను రాత్రి మినీ వ్యాన్ ఢీకొన్న ఘటనలో వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు కృష్ణాజిల్లా నాగాయలంక నుంచి హైదరాబాదుకు రొయ్యల లోడుతో వెళ్తున్న మినీవ్యాన్ అదుపుతప్పి టోల్గేట్ సమీపంలోకి రాగానే ఎదురుగా ఉన్న డివైడరును ఢీకొట్టి దేవేందర్ పైకి ఎక్కింది. సమీపంలో ఉన్న టోల్‌గేట్ సిబ్బంది హైవే పోలీసులు క్రేన్‌తో వ్యానులు బయటకు తీశారు. డ్రైవర్ నరసింహను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - ఎ.కొండూరు :

తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.గిరిబాబు ఆధ్వర్యంలో తిరువూరు, ఎ.కొండూరు పోలీసులు శనివారం ఎ.కొండూరు మండలం రేపూడి తండా గ్రామంలో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. నాటు సారా నిర్మూలన నిమిత్తం గ్రామంలో కార్డాన్ సెర్చ్ నిర్వహించినట్లు సిఐ గిరిబాబు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సారా నిల్వలు లభ్యం కాలేదని, సరైన రికార్డులు లేని 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఏ కొండూరు పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. నాటు సారా తయారుచేసినా విక్రయించినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తయారీదారుల రేషన్ కార్డులతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు ఎస్ఐ చల్లా కృష్ణ, తిరువూరు ఎస్సై కె.వి.జీవి సత్యనారాయణ, ఎఎస్ఐ వెంకట మహాలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవం

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'నేను పొగాకు వ్యతిరేకిని' అని సంతకాల సేకరణ, కరపత్రం ఆవ్కిరణ కార్యక్రమాన్ని శనివారం విజయవాడ ఎంజి రోడ్‌లోని మాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబీ జోసెఫ్ మాట్లాడుతూ నికోటిన్ వల్ల చాలామంది సిగరెట్కి అలవాట వుతున్నారన్నారు. నవజీవన్ సంస్థ 'బోస్కో డి అడిక్షన్ సెంటర్‌లో 'స్మోకింగ్ సెసేషన్ థెరపీ ద్వారా ధూమపాన అలవాటును మాన్పించవచ్చన్నారు. అనంతరం పివిపి మాల్ అసిస్టెంట్ మేనేజర్ నాగబాబు మాట్లాడుతూ నవజీవన్ సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం నేను పొగాకుకు వ్యతిరేకిని అని మొదటి సంతకం చేశారు. అనంతరం నవజీవన్ వారు రూపొందించిన 'నో టొబాకో డే' పోస్టర్‌ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఈగల్ టీం సబ్ ఇన్‌స్పెక్టర్ వీర ఆంజనేయులు మాట్లాడారు. నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ మరి రెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ గొళ్లమూడి శేఖర్ బాబు, జోనల్ కోఆర్డినేటర్స్, ఎస్‌కె నజ్మా, ఎస్.జాకబ్ రాజు, ఎన్.ప్రియాంక, ఎన్.దేవమణి, డి వెంకటేశ్వరావు, బి.రమేష్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ జన విజ్ఞానవేదిక కమిటీ ఆధ్వర్యాన ధూమపాన వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కొండపల్లిలోని డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో పొగ తాగేవారే ప్రథమ స్థానంలో ఉన్నారని తెలిపారు. దూమపాన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కరపత్రాన్ని జెవివి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి జెవివి శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మామిడి శీతారామారావు, జెవివి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, జెవివి కొండపల్లి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె సర్దార్ సాహెబ్, జెవివి జిల్లా నాయకులు ఎల్లమందయ్య జెవివి ఉపాధ్యక్షులు మస్తాన్ వలీ, ప్రసాద్ జెవివి సభ్యులు ఎస్‌కె జె.సాధిక్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నవజీవన్ బాలభవన్ నిర్వాహకులు

సివిల్ సప్లై గోడౌన్ తనిఖీ

గోడౌన్‌లో తనిఖీలు చేస్తున్న ఆర్‌డిఒ మాధురి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఏపీలో జూన్ మొదటి తేదీ నుంచి రేషన్ షాప్ డీలర్ల వద్ద నుండీ ప్రజలు రేషన్ తీసుకోవాలని ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమంలో భాగంగా శనివారం విసన్నపేటలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్‌లో ఆర్డీవో మాధురి తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు రేషన్ సరుకులు వాటి తూకాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని వాటిని పరిశీలించారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి వాళ్ళ ఇంటి వద్దకే రేషన్ అందిస్తారని ఆర్డిఓ మాధురి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కె.లక్ష్మీ కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాప్రగతికి శ్రీనివాసరావు సేవలు అభినందనీయం

- విశ్వనాథపల్లి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ సభలో ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

పదవీ విరమణ సభలో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

శ్రీనివాసరావు దంపతులను సన్మానిస్తున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-కోడూరు : నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దంలా విశ్వనాథపల్లి శ్రీనివాసరావు సేవలు చేశారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశంసించారు. శనివారం కోడూరులో మండల విద్యా శాఖ అధికారి -2 విశ్వనాథపల్లి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆత్మీయ అతిధులు ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన పాపారావులు విశ్వనాథపల్లి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా పవిత్రమైన విద్యా రంగంలో ఎస్‌జీటీగా, గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయునిగా వేలాది విద్యార్థులకు మార్గనిర్దేశకుడిగా నిలిచి ఉన్నత స్థానాలకు చేరుకునేలా దిశా నిర్దేశం చేశారన్నారు. బహుముఖ ప్రజ్ఞశాలిగా తన పాత్రను నిజాయితీ, నిబద్ధతలతో నిర్వహించారన్నారు. గత రెండు సంవత్సరాలుగా కోడూరు మండల విద్యాశాఖాధికారి-2 గా మండల విద్యా ప్రగతికి ఇతోధిక సేవలు అందించి ప్రభుత్వ పాఠశాలల భౌతిక వనరుల ఆవశ్యకతను గుర్తించి తనేనుదైన శైలిలో రాజీలేని వైఖరితో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహించారని అభినందించారు. ఇటీవల కష్ణా నదికి సంభవించిన భారీ వరదల సమయంలో నియోజ కవర్గంలోని వరద ముంపు గ్రామాల బాధితులకు అండగా నిలిచేందుకు తన సూచన మేరకు నియోజకవర్గ విద్యా కుటుంబం చేపట్టిన మహోన్నత సేవా కార్యక్రమంలో శ్రీనివాసరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, ఎంపీడీఓ సుధా ప్రవీణ్, ఎంఈఓ-1 టీవీఎం రాందాస్, కూటమి నాయకులు, కోడూరు మండలం ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అధ్వాన్నంగా ఉన్న అంతర్గత రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత గ్రామంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం, పినైనవరం గ్రామాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ, మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను శనివారం యార్లగడ్డ ప్రారంభించారు. అంబాపురం గ్రామంలోని పి.హారిక ఇంటి వద్ద నుండి వై.చలపతి కుమార్ ఇంటి వరకు రూ.50 లక్షలతో, పీ.నైనవరం గ్రామంలో డి.రంగా బ్యాంకు నుండి గంప శ్రీనివాసరావు ఇంటి వరకు రూ.25 లక్షల ఖర్చుతో, ఇదే గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి పి.వెంకటేశ్వర ఇంటి వరకు రూ.20.25 లక్షల ఖర్చుతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను అభివద్ధి చేయడంతో పాటు ఇప్పటికే పలు గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీరోడ్లు గా అబివృవద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, అంబాపురం గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, టిడిపి నాయకుల రామకష్ణ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బదిలీల్లో సరైన ఐచ్ఛికాల ఎంపికకు చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో కీలకమైన ఐచ్చికాల ఎంపిక ప్రక్రియను ఎటువంటి సాంకేతిక సమస్యలు లేకుండా సరళతరం చేసేలా విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ను కోరారు. ప్రిఫరెన్షియల్ కేటగిరీకి చెందిన ఉపాధ్యా యులకు రెండు పోస్టులు లేదా వేకెన్సీలు ఉన్న అన్ని పాఠశాలలు వారు కోరుకోవడానికి వీలుగా చూపించాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్లు పాఠశాలలను ఎంచుకునే టప్పుడు వారికి ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లుగా ,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ఒకేసారి వారు ఎంపిక చేసుకొనేలా సాఫ్ట్ వేర్ ను రూపొందించాలని కోరారు. బాలికల ఉన్నత పాఠశాలల్లో ఖాళీలు మొదట మహిళా ఉపాధ్యాయినిలచే నింపేలా సాంకేతికంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అభ్యంతరాలను పరిష్కరించిన తదుపరి తుది సీనియారిటీ లిస్టులు విడుదల చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతి అనంతరం ఏర్పడిన ఖాళీలతో తుది జాబితాను విడుదల చేసి బదిలీలలో ఉపాధ్యాయులు పాఠశాలల ఎంపిక సరళతరం చేయాలని కోరారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

రేపటి నుంచి ముస్తాబాద రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ రైల్వే గేటు మరమ్మతుల కారణంగా ఈనెల 2 నుంచి 9వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముస్తాబాద్, సావర గూడెం గ్రామాలకు వెళ్లే ప్రజలు గమనించాలని కోరారు.

మిస్ తెలుగు యుఎస్ఎ కిరీటధారి నాగచంద్రిక రాణి

ప్రజాశక్తి-గూడూరు : కృష్ణా జిల్లా గూడూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన యువతి అమెరికాలో తన ప్రతిభతో మన్ననలు అందుకుంటోంది. పోలవరానికి చెందిన జాగాబత్తుల దుర్గాప్రసాద్, శ్రీవల్లి దంపతుల ఏకైక కుమార్తె నాగ చంద్రికా రాణి అమెరికాలోని ఫ్లోరిడాలో ఎంఎస్ చదువుతోంది. ఈనెల 25వ తేదీన డల్లాస్‌లో తెలుగు సంఘాల ఆధ్వర్యంలో మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ నాగ చంద్రికా రాణి ఎంతో ఆసక్తితో పాల్గొంది. టాలెంటెడ్ కేటగిరీలో అనేక మంది తెలుగు యువతులు పాల్గొనగా, నాగచంద్రికారాణి ప్రథమ స్థానంలో నిలిచింది. చంద్రికా రాణి ఒకటి నుంచి 10వ తరగతి వరకూ ఉయ్యూరులో, ఇంటర్, ఇంజినీరింగ్ విజయవాడలో పూర్తి చేసింది. 2023 సంవత్సరంలో ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిందని, ఆగస్టులో పూర్తవుతుందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ సంద ర్భంగా నాగచంద్రికా రాణిని కుటుంబ సభ్యులతోపాటు బంధువులు, గ్రామస్థులు అభినందించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ : మంత్రి

అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర మంత్రి నగరంలోని వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మంత్రి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి వాటిని పరిష్కరించేందుకు కషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించా రన్నారు. ఇందులో భాగంగానే శనివారం ప్రజా దర్బార్ నిర్వహించామని ఈ దర్బార్‌లో 100 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వాటిని పంపిస్తున్నామన్నారు. అర్జీలలో సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన సమస్యలైన రెవెన్యూ, భూమి,ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, గుంతల రహదారులు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరపల్లి అనిత, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే దుర్గ ప్రసాద్ , స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

:ఉపాధ్యాయులను బాధ్యుల్ని చేయడం తగదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :పదవ తరగతి పరీక్షల మూల్యాంకనంలో ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, ఉపాధ్యాయులను బాధ్యుల్ని చేయడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్కరణల పేరుతో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 7 రోజుల్లో 10వ తరగతి పరిక్ష ఫలితాలు ఇచ్చారని, ఇది ఒక ఘనతగా ఇది ఒక రికార్డుగా విద్యా శాఖ మంత్రి ఆర్భాటం చేస్తున్నారన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఇంత హడావిడిగా ఫలితాలు ఇవ్వాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇంటర్ తరగతులను హడావిడిగా ప్రారంభించి కార్పోరేట్లకు లబ్ధి చేకూర్చడం కోసమే ఈ చర్యలు తీసుకోవడమని ఎద్దేవా చేసారు. ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయుల మీదకు నెట్టివేయడం ఎంతవరకూ సమంజసం అని అన్నారు. 15 రోజులు మూల్యాంకనం చేసి ఫలితాలు ఇవ్వాల్సింది పోయి హడావిడిగా ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకొచ్చి వారంరోజుల్లోనే పలితాలు ఇవ్వడం గొప్పలకు పోవడం కాదా! అని ప్రశ్నించారు. పరీక్షలు రాసిన 6,14,459 మందిలో 1,15,874 మంది ఫెయిల్ అయితే 66,363 రీవాల్యూ యేషన్ కి ఆప్లే చేశారన్నారు. సోషల్ సబ్జెక్టు లో మోక్షిత అనే విద్యార్థినికి 21 మార్కులు వేశారనీ, రివాల్యూ యేషన్‌లో 84 వచ్చాయన్నారు. బాపట్లలో ఒక విద్యార్థినికి 23 మార్కులు సోషల్‌లో వేశారనీ,. రీవాల్యూయేషన్‌లో 96 మార్కులు వచ్చాయన్నారు. ఇలా ప్రభుత్వం చేసిన లోపాలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. విద్యార్థుల వద్ద నుండి ప్రభుత్వం వసూలు చేసిన రివాల్యువేషన్ ఫీజులను వెంటనే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.

కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కాజ గ్రామంలో ఐనం పూడి డ్రైనేజీపై నిర్మించిన బ్రెయిలీ వంతెన ప్రస్తుతం పాడైపోయిన ఇనుప రేకులను తొలగించి కొత్త రేకులు ఐరన్ రాడ్లు తో రిపేర్ చేస్తున్నారని, ఇవి మళ్లీ కొద్ది కాలానికి తుప్పు పట్టి పాడయ్యే పరిస్థితి ఉందని మొవ్వ మండలం సిపిఎం కార్యదర్శి శీలం నారాయణరావు అన్నారు. శనివారం ఆయన శాఖ కార్యదర్శి కొడాలి కరుణాకర్‌రావుతో కలిసి వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ పాడైపోయిన బ్రెయిలీ వంతెనను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని, తాత్కాలిక ఉపశమనం కాకుండా పటిష్టంగా వంతెన నిర్మాణం చేపట్టాలని అన్నారు.

సకాలంలో సాగునీరందిస్తాం : వర్ల

ప్రజాశక్తి - పామర్రు : రైతులకు సకాలంలో సాగు నీరు అందించేందుకు చర్యలను తీసుకోనున్నట్లు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. శనివారం మండల పరిధిలోని బల్లిపర్రు లాకుల వద్ద గేట్ల మరమ్మతు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 40 లక్షల నిధులతో త్వరితగతిన గేట్ల మరమ్మతులను పూర్తిచేసి సకాలంలో రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. నీటి సంఘం చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాస్, ఇరిగేషన్ డిఇ.భరత్, ఏఇ.బేగ్, లాకు సూపర్వైజర్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

గేట్ల మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా

యోగాంధ్ర మాసోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో గల సచివాలయ సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు యోగా శిక్షణ అందించారు. మండల లెవెల్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో జరగవలసిన యోగాసనాలు, పాటలు, పెయింటింగ్, స్కిట్, క్విజ్ తదితర పోటీలు నిర్వహణ విధానాలు తెలిపారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికీ అందరికి యోగా వల్ల ఉపయోగాల మీద అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ, ఎంఇఒ, హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు కార్డులపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో శనివారం కౌలు కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మే నెల 30 నుండి జూన్ 12 వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కౌలు రైతులు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని తమ గ్రామంలోని విఆర్‌ఒ సంప్రదించి, కౌలు కార్డు పొందాలని తెలిపారు. కౌలు కార్డు తీసుకోవడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి అందవలసిన అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు వంటి పథకాలకు కౌలు రైతులు కూడా అర్హత పొందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ శ్రీకాంత్, విఆర్‌ఒ వెంకటరత్నం, రైతులు పాల్గొన్నారు.

సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - విస్సన్నపేట : సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విస్సన్నపేట స్థానిక తాపీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శనివారం సిఐటియు జెండాను సిఐటియు మండల కమిటీ సభ్యులు గంజ్జినబోయిన రాము ఎగర వేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక అంశాలపై కార్మికుల కోసం పోరాడుతూ ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు తాపీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు సెక్రెటరీ పోతురాజు శ్రీనివాసరావు రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు రాజేష్ షేక్ భాష ఆంజనేయులు పాల్గొన్నారు.

నేటి నుంచి డీలర్ల వద్దే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : జూన్ 1 నుంచి నేరుగా రేషన్ డీలర్ నుంచి బియ్యం పంపిణీ జరుగుతున్నట్లు వత్సవాయి తహశీల్దార్ ప్రభు కుమార్ తెలిపారు. పంపిణీలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా జగ్గయ్యపేట ఎంఎల్‌సి పాయింట్‌లో డివిజన్లోని అన్ని ఈపాస్ మిషన్లను మరమ్మతులు చేయించినట్లు తెలిపారు.

తహశీల్దార్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు మండల తహశీల్దార్ షేక్ హుస్సేన్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను ఆర్‌డిఒ బాలకృష్ణ అభినందించారు. శనివారం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌డిఒ మాట్లాడారు. హుస్సేన్ నాలుగు దశాబ్దాలుగా రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్నన పొందారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ విరమణలు సర్వసాధారణమని పనిచేసినంతకాలం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపిపి కోటేరు లక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఎంతో నిబద్ధత ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసి పేద వర్గాలకు దగ్గరయ్యారని తహశీల్దార్ హుస్సేన్ జీవితం నేటితరం ఉద్యోగులకు ఆదర్శప్రాయం అన్నారు. తహశీల్దార్ వృత్తికి ఎంతో వన్నె తెచ్చిన వ్యక్తిని ఆమె కొనియాడారు. అనంతరం పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు తహశీల్దార్ షేక్ హుస్సేన్ దంపతులను దశ్శాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరరావు ఎపి ఆర్‌ఎస్‌ఎ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ సెక్రెటరీ బి.రామకృష్ణ తహశీల్దార్లు మానస, సురేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్లు ఆంజనేయులు, నాగరాజు, నాయకులు దాములూరి మధుసూదన్ రావు, బొమ్మిశెట్టి భాస్కరరావు, వట్టి కొండ చంద్రమోహన్, పాటిబండ్ల జైపాల్ సిపిఎం నాయకులు కోడూరు పిచ్చేశ్వరరావు గురజాల అజయ్ కుమార్ భారత రెడ్డి దాములూరి మధుసూదన్‌రావు, లువురు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రాంతీయ రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహమ్మద్ తడ్రే ఆలం శనివారం పదవీ విరమణ అయ్యారు. జగ్గయ్యపేట ప్రాంతీయ రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ అధికారి యం.వి.యస్ రాజు, కె.జయచంద్ర, సిబ్బంది మహమ్మద్ తాండ్రే అలంను సత్కరించారు. గత 35 సంవత్సరాల పాటు రోడ్డు రవాణా శాఖలో వివిధ పదవులను అలంకరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించారన్నారు. జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మోహన్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం మహమ్మద్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్.టి.ఓ పద్మావతి, నందిగామ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ, స్థానిక డ్రైవింగ్ స్కూల్, పలువురు మోటరు వాహన సంస్థల నిర్వాహకులు మహమ్మద్‌ను అభినందించారు.

విద్యార్థులకు దినపత్రికలపై అవగాహన

ప్రజాశక్తి మైలవరం : మైలవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులచే తెలుగు, ఆంగ్ల దినపత్రికలను చదివించారు. అనంతరం ఎంపియుపిఎస్ స్కూల్ గణపవరం ఉపాధ్యాయులు టి ఓం ప్రకాష్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ నోబెల్ బహుమతి గ్రహీతలు, వారి చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోబెల్ బహుమతి గ్రహీతల గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులు

మింత్రాలో ఎండ్ ఆఫ్ సేల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ఫ్యాషన్, సౌందర్యం, జీవనశైలి ఉత్పత్తులకు గమ్యస్థానాలలో ఒకటైన మింత్రా, జూన్ 12 వరకు ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాషన్ ప్రియులు అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న ఈ షాపింగ్ ఈవెంట్ ఫ్యాషన్, సౌందర్య ప్రియులను ఆకట్టుకుంటోందన్నారు. నగరంలోని మంత్ర షోరూం తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల సేల్ ప్రారంభించినట్లు తెలిపారు.. మెట్రో, భారీ నగరాల నుంచి (టైర్ 1, టైర్ 2), అభివద్ధి చెందుతున్న నగరాలకు చెందిన కొనుగోలుదారులు అంతర్జాతీయ, దేశీయ, స్వదేశీ బ్రాండ్‌లతో సహా 10 వేల కన్నా ఎక్కువ బ్రాండ్‌ల నుంచి నాలుగు మిలియన్లకు పైగా స్టైళ్లలో విస్తృత ఎంపికను అన్వేషించుకునేందుకు మింత్రా అవకాశం కల్పిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అభిరుచి, ట్రెండ్‌కు అనుగుణంగా ఈ సీజన్‌లో వారికి కావలసిన అత్యంత స్టైలిష్ ఎంపికలతో, వారి వార్డ్‌రోబ్‌లు, బ్యూటీ షెల్ఫ్‌లను భర్తీ చేసుకోవాలని కోరుకుంటున్న వారికి చక్కని అవకాశంగా ఉంటుందని అన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న అర్హులైన వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ తదితర సామాజిక సంక్షేమ పెన్షన్లు మంజూరు చేయకపోవడం వల్ల పేద లబ్ధిదారులు తీవ్ర మానసిక శోభ ఎదుర్కొంటున్నారని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్య బాబు విజ్ఞప్తి చేశారు. శనివారం 50 డివిజన్ మహంతిపురం, గొల్లపాలెం గట్టు తదితర ప్రాంతాలలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక సంక్షేమ పెన్షన్లు పంపిణీ చేశారు. **భవానీపురం :** భవానీపురం ఎన్‌డిఎ కార్యాలయం వద్ద ఎపి వీర వసంత వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ పింఛన్లు పంపిణీ చేశారు. వికలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి నూర్ అహ్మద్, మహిళా కార్యదర్శి ఎస్.ఉమామహేశ్వరి, మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, బోయి ఎల్లారావు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి మండలంలో పింఛన్లు పంపిణీ చేశారు. 1వ తేదీ ఆదివారం కావడంతో శనివారమే ఈ పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. **జగ్గయ్యపేట :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 14వ వార్డు విలియంపేటలో శనివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సామాజిక పెన్షన్ల పంపిణీ చేశారు. **నందిగామ :** నందిగామ పట్టణం తొమ్మిదవ వార్డులో నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, కంచల, కొత్త కంచల గ్రామాల్లో నందిగామ మండల టిడిపి అధ్యక్షులు వీరంకి వీరాస్వామి పెన్షన్ పంపిణీ చేశారు.

వన్‌టౌన్‌లో పింఛను అందజేస్తున్న సత్యబాబు

సబ్సిడీపై విత్తనాలు

ప్రజాశక్తి - మైలవరం : రైతులకు సబ్సిడీపై జీలుగ, పిల్లి పెసర, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిని సంధ్యారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లి పెసర 8 కేజీల బస్తా ధర రూ.1440కాగా 50 శాతం సబ్సిడీపై రూ.720, జనుము 10 కేజీల బస్తా కాగా సబ్సిడీపై రూ.545, మిశ్రమ విత్తనాలు 10 కేజీలు బస్తా 50 శాతం సబ్సిడీపైలకే ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. కావలసినవారు రైతులు పట్టాదారు పాస్‌పుస్తకంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో చిన్న సాయిబాబా గుడిలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ అక్కల రామమోహన్‌రావు (గాంధీ), కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి - మైలవరం : గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుండి 2.70 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.సుధాకర్ శనివారం తెలిపారు. అందిన సమాచారం మేరకు గత రెండు రోజులుగా మైలవరం పరిసర ప్రాంతాల్లో నిఘా పెట్టామన్నారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి మైలవరం రాజపేటకు చెందిన చిందే బాజీ, సత్తుపల్లికి చెందిన పాలెం మోహన్ సునంద, మైలవరానికి చెందిన చిందే నాగేంద్రమ్మ, నూజివీడుకు చెందిన పతాన్ అస్లాం ఖాన్, సయ్యద్ ఆసిన్లు మైలవరంలో గంజాయి విక్రయిస్తుండగా అరెస్టు చేశామన్నారు. వీరందరూ చెడు వ్యసనాలకు బానిసలై దూర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి ఎక్కువ డబ్బుకు మైలవరంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరిపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



గోల్డ్ కాయిన్ అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : తిరువూరు క్లస్టర్ పరిధిలో రెడ్డిగూడెం మండలం, శ్రీరాంపురం పాల సంఘంలో పాల ఉత్పత్తిదారులు మానికల శ్రీదేవి కుమార్తె చాందిని ప్రియాంకకు గోల్డ్ కాయిన్ అందజేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశపెట్టిన కళ్యాణమస్తు పథకం ద్వారా అందించే రూ.20వేలు విలువ గల గోల్డ్ కాయిన్ తిరువూరు క్లస్టర్ మేనేజర్ టి.సాంబశివ మూర్తి, సంఘ అధ్యక్షులు నాదెళ్ల చెన్నకేశవరావు, గ్రామ సర్పంచ్ అట్లూరు శ్రీనివాసరావు ప్రియాంకకు అందజేశారు. సంఘ పాలకవర్గ సభ్యులు, రూట్ సూపర్ వైజర్ బి.శివనాగేశ్వరావు, వేతన కార్యదర్శి చీపి అప్పారావు, రైతులు పాల్గొని. కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన వైసిపి సోషల్ మీడియా మండల కార్యదర్శి కొమ్ము కొండలు భార్య కొమ్ము బుజ్జి అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న వైసిపి జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ శనివారం కొమ్ము బుజ్జికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శీలం మంగారావు, జగ్గయ్యపేట పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, జగ్గయ్యపేట ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

బందరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 64 లక్షల పింఛన్లు అందజేసి పేద ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని తాళ్ల పాలెం గ్రామంలోని స్నేహాలయ వద్ధాశ్రమంలో, మచిలీపట్నం నగరంలోని చిలకలపూడిలో మంత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులతో కలసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.తొలుత తాళ్లపాలెం గ్రామంలోని వికలాంగులు వేదాంతం రాజేంద్ర స్వామికి, నత్త దేవ సహాయంలకు 6 వేల రూపాయలు, అమర్లపూడి నారాయణ, కోక వెంకటలక్ష్మిలకు 4 వేల రూపాయల చొప్పున పింఛన్లు అందజేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆగిపోయిన 95 వేల పింఛన్లను తమ ప్రభుత్వం కొత్తగా వచ్చే జూన్ 12వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నా మన్నారు. జిల్లా ఎస్పీ గంగాధరరావు, మెప్మా పీడీ సాయిబాబు, డిఆర్‌డిఎ పిడి హరిహరనాథ్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, తహసిల్దార్ హరినాథ్, స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బండి రామకష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలోని లబ్ధిదారుల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - పామర్రు : సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం స్థానిక తొమ్మిదో వార్డు హరి గోపాల్ నగర్ లో లబ్ధిదారులకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పింఛన్లు అందించారు. పామర్రు టౌన్ టిడిపి అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, పంచాయతీ సభ్యుడు

విజయవాడ రూరల్ మండలంలో పింఛన్లు పంపిణీ చేస్తోన్న ఎంఎల్ఎ యార్లగడ్డ

పామర్రు మండలంలో పంపిణీ చేస్తోన్న ఎంఎల్ఎ వర్ల

మంతెన రామాంజనేయులు, చాట్ల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్:** బందరులో పింఛన్లను తెలుగుదేశం పార్టీ కష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ శనివారం పంపిణీ చేశారు. డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంజాల రవికుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి, కొనకళ్ళ భాను ప్రసాద్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

వాటర్ ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : సేవాభావం స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం కోడూరులో జనసేన పార్టీ కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో జేకే ఇన్ఫ్రా ఉచిత తాగునీటి పంపిణీ వాటర్ ట్యాంకరును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. తొలిరోజు ఉల్లిపాలెం, హంసలదీవి ఎస్టీ కాలనీలకు తాగునీరు అందచేశారు. అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, కోడూరు మండలం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతు లేనిదే రాజ్యం లేదని, ఆరు కాలం కష్టపడి పంటలు పండించే రైతుకు ప్రభుత్వం సబ్సిడీపై వరి విత్తనాల అందజేస్తోందని వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని కపిలేశ్వరపురం, హనుమంతపురం, అగ్నిపర్రు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పమిడిముక్కల మండల ఉపాధ్యక్షులు కొనమంచిలి మహేష్, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లిపర బాబి, రాజుల పాటి రామాంజనేయులు, ఎండూరి పిచ్చేశ్వరరావు, వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అట్లప్రగడలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు : ఏ.కొండూరు మండలం కంభంపాడు శివారు అట్లప్రగడ గ్రామంలో నెలకున్న ప్రధాన సమస్యలు సత్వరం పరిష్కరించాలని మాదిగ యువసేన అధ్యక్షులు శీలం సుధీర్ కుమార్ మాదిగ శనివారం తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో దీర్ఘ కాలంగా నెలకొన్న సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని, గ్రామా ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి పరిష్కరించాలని ఆయన కోరారు. అట్లప్రగడ నుంచి కొండూరు వెళ్లే ప్రధాన రహదారిలో కొండవాగుపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున కొత్త వంతెన నిర్మించాలని కోరారు, ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి ట్యాంకు పరిసరాలు పరిశుభ్రంగా లేక దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు వ్యాధుల బారినపడే ప్రమాదం ఉన్నందున డ్రైనేజీ నిర్మించాలని కోరారు. ట్యాంకును శుభ్ర చేయాలని, గ్రామంలో నీటి కొరత లేకుండా కొత్త బోరు, రెండో మోటారు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవ చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు శేష జీవితాన్ని సామాజిక సేవలో గడపాలని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు సూచించారు. అవనిగడ్డ ఆర్టీసీ డిపో ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకులు నడకుదుటి అర్జున్ రావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా అవనిగడ్డ టీటీడీ కల్యాణ మండపంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపారావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్జున్ రావును అభినందించి మాట్లాడారు. 33 ఏళ్ల తర్వాత చట్టరీత్యా ఉద్యోగ విరమణ తప్పని పరిస్థితి అన్నారు. ఉద్యోగరీత్యా ఎంతమంది ప్రజలు సహచర ఉద్యోగులతో సాన్నిహిత్యం కలిగి ఉంటామని ఒంటరిగా మిగిలిపోతున్నామని



అర్జున్‌రావు దంపతులను సత్కరిస్తున్న చిలకలపూడి పాపారావు

ఆలోచనను దరిచేరనీయకుండా తనకు నచ్చిన సేవా మార్గాన్ని ఎంచుకొని ఉత్సాహంగా మిగిలిన జీవితం గడపాలని కోరారు. డిపో మేనేజర్ కే హనుమంతరావు, ఆర్టీసీ డిపో విశ్రాంతి డిఎం సైకం నాగభూషణం, అగ్నికుల క్షత్రియుల సంఘం జిల్లా కన్వీనర్ లక్నో నాగాంజనేయులు, ఆర్టీసీ ఉద్యోగులు అభిమానులు పాల్గొన్నారు.

యోగాంధ్రపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో కె.వి.ఆర్ కళాశాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ యోగ సాధకులు శనివారం యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. యోగ ప్లకార్డులు చేతబూని యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాలతో గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ ఇవి .రమణబాబు, నందిగామ మండలం యోగాంధ్ర కో - ఆర్డినేటర్లు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ కవిత, యోగా గురుజి గాడిపర్తి సీతారాం, కరిముల్ల, వెంకటేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం శ్రీరామమూర్తి, సచివాలయం ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజలు తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్‌కు మొక్కల పెంపకం, హోమ్ కంపోస్ట్, టేరస్లపై కూరగాయలను ఎలా పెంచాలనే అంశాలపై అవగాహన పెంచడానికి సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిటిజి సెక్రెటరీ పద్మజ మాట్లాడుతూ నగర జనాభా, వాహనాల వల్ల కాలుష్యం బాగా పెరుగుతుంది మనం తినే ఆహార పదార్థాల్లో కూడా రసాయన మందులను ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వచ్చే భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన ప్రకృతిని అందించలేక పోతున్నాము అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ముందు నచ్చిన మొక్క పెంచే భాధ్యత తీసుకోవాలన్నారు. అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్ లందు ప్రతి ఒక్కరు టెర్రస్ గార్డెన్‌లను పెంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజి సభ్యులు ప్రకాష్, సిఎంఎం శ్రీధర్, సిఒ దయావతి, రిసోర్స్ పర్సన్స్ డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం అందరికీ మొక్కలు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు.

ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ రెండో ఎస్ఐ వెంకటేశ్వరరావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు దంపతులను విజయవాడ పోలీస్ సిపి రాజశేఖర్ తదితరులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు కథలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణా తరగతుల్లో విద్యార్థులతో వివిధ కథల పుస్తకాలను చదివించారు. గ్రంథపాలకురాలు పద్మ రెండు నుండి 20 వరకు ఎక్కాలు తేలిక పద్ధతిలో ఎలా చెప్పాలో వివరించారు. తేలికగా లెక్కలు చేయడం గురించి చెప్పి విద్యార్థులతో లెక్కలు చేయించారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయటానికి విన్యాసాలు చేయించినట్లు ఆమె చెప్పారు.

అధ్యాపకులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

పొగాకు వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి సూచనల మేరకు పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ సేవా పథకం యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ వీర కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది చేత పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పొగాకు వాడటం వల్ల మానవ శరీరానికి కలిగే అనర్ధాలను ప్రయోగాల ద్వారా వివరించారు. పొగాకు వలన కలిగే అనర్ధాలను సంబంధిత అంశాలపై అభిప్రాయ సేకరణకు ఆన్లైన్ సర్వే పోల్ నిర్వహించారు. పొగాకు వాడకం మానేయడానికి గల కారణాలలో 64 శాతం ఆరోగ్యం దష్ట్యా అని 22 శాతం కుటుంబ ప్రభావంతో అని, 11 శాతం సమాజం ప్రభావంతోనే అని అభిప్రాయపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పందిరి రాట ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పాటిమీద గల జగన్నాథపురంలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాల పందిరి రాటను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ సమీపంలో ఆలయ ఈవో కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ జూన్ 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పందిరి రాట కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం శివ రాంప్రసాద్(చిట్టి బాబు), మాటూరు రంగనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ హరిప్రసాద్‌కు అవార్డు

ప్రజాశక్తి - మైలవరం : మైల వరంలోని ప్రముఖ వైద్యులు మహాదేవ్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ గరికపాటి హరి ప్రసాద్'కు అరుదైన గౌరవం లభించింది. వైద్యు లుగా సేవలందిస్తున్నందుకు గానూ ఎక్సరే సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ వారు ఎన్టీఆర్ స్మారక పురస్కారానికి ఎంపిక చేశారు. శనివారం మొగల్‌రాజపురం సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో సినీ నటుడు, నట కిరీటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, కొలుసు పార్థసారధి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు (రోగులకు) సేవలందిస్తూ, వైద్య వృత్తికి వన్నె తెచ్చారు. ఎన్టీఆర్ స్మారక పురస్కారం డాక్టర్ హరిప్రసాద్‌కు రావటం పట్ల మైలవరంలోని పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

మహబాషా మృతికి సంతాపం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.మహాభాష అకాల మృతికి శ్రీమతి పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. కొండపల్లిలోని క్రాంతి స్కూల్లో పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి ఈ ట్రస్ట్ తరుపున కొండపల్లి, తేలప్రోలు, కాగుపాడు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలన్నింటిలోనూ విద్యార్థులకు, ఇతర సేవా సంస్థలకు సహాయ సహకారం అందజేసేవారని తెలిపారు. మహాభాష కుటుంబ సభ్యులకు ట్రస్ట్ తరపున తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దబుక్పథం ఏర్పడటానికి, సమస్యల పరిష్కారంపై అవగాహన పెరగటానికి సెమినార్లు నిర్వహించేవారన్నారు.

అధికారులతో దుర్గగుడి ఇఒ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, విజయవాడకు పెరిగిన భక్తుల సంఖ్య, వాహనాల రద్దీ పెరుగుదల, పార్కింగ్ సమస్య పరిష్కారం, టోల్‌గేట్ నుండి రథం సెంటర్ వరకు ఆక్రమణల విషయంలో తగు చర్యలు తీసుకొనే విషయంలో ప్రభుత్వశాఖల సమన్వయం కొరకు శనివారం దేవస్థాన మహామండపం 4వ అంతస్తులోని కార్యనిర్వహణాధికారి వారి ఛాంబర్‌లో సమావేశంలో వివిధ అధికారులతో దుర్గగుడి ఇఒ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ శీనా నాయక్ యాత్రికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. టోల్‌గేట్ వద్ద ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్య, దుర్గా ఘాట్ ముందు, విజయేశ్వరస్వామి ఆలయం నుండి రథం సెంటర్ వరకు ఆక్రమణల వల్ల కలుగుతున్న ఇబ్బందులు వివరించారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో వ్యవహరించి రానున్న ఆషాడ మాసం సారె సమర్పణకు, శాఖంబరి ఉత్సవాలు, శ్రావణ మాసం యాత్రికులకు ఇబ్బంది లేకుండా దర్శనం ఏర్పాట్లు చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ ఎసీపీ దుర్గారావు, వన్‌టౌన్ సిఐ గురు ప్రకాష్, ట్రాఫిక్ సి.ఐ, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, విఎంసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై ఏకపక్షం

స్థానిక సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల చేత ఎన్నికైన వాటికి విలువలేకుండా వ్యవహరిస్తోంది. ఆస్తి పన్ను విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆస్తుల రీ సర్వే ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. కనీసం కౌన్సిల్ సభ్యుల అభిప్రాయాలు కూడా స్వీకరించకుండా నిర్ణయం తీసుకోవడం చట్ట విరుద్ధమే అవుతుంది. ఇది అప్రజాస్వామికం కూడా. నియంతృత్వ పోకడకు ప్రతిబింబంగా నిలుస్తుంది. ఎపి మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ -1955 సెక్షన్-220 -ఎ (1) ప్రకారం ఆస్తి పన్ను పెంపు, జరిమానా విధింపు వంటి నిర్ణయం చేసే అధికారం ఆయా స్థానిక సంస్థలకే ఉంటుంది. కానీ ఈ యాక్ట్‌కు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. నేరుగా పన్నుల పెంపునకు ఆస్తుల రీ సర్వే సర్క్యులర్‌ను జారీ చేసింది. తమకు అధికారం ఇస్తే ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంపుదల నిబంధనను సమీక్షించి, రద్దు చేస్తామని 2024 ఎన్నికల ప్రచారంలో టిడిపి కూటమి నేతలు హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన విలువ ఆధారిత పన్ను విధానాన్ని కూడా సమీక్షించి ప్రజలపై ఆస్తి పన్ను భారం తగ్గిస్తామని జోరుగా ప్రచారం చేశారు. ఆ హామీలను నమ్మిన ప్రజలు కూటమి పార్టీలకు ఓట్లు వేసి గెలిపించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను కూటమి నేతలు విస్మరించారు. అధికారం చేపట్టి ఏడాదవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకపోగా, ఇచ్చిన హామీలకు విరుద్ధంగా భవనాల (ఆస్తుల) రీ సర్వేకు ఆదేశాలిచ్చింది. దీనిపై ప్రజల నుండి ఎక్కడ వ్యతిరేకత వస్తుందోనన్న ఉద్దేశంతో సర్వేపై గోప్యత పాటిస్తోంది. భవనాల కొలతలు నిర్వహించి ప్రస్తుత ఉన్న ఆస్తి పన్నును అదనంగా 20 శాతం పెంచడానికి అధికారులను ఇప్పటికే పురమాయించింది. ఇది ఖచ్చితంగా ప్రజలను వంచించడమే అవుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి పట్టణ, నగర, ఇతర స్థానిక సంస్థలకు తలసరి గ్రాంటు, అభివృద్ధి నిధులను ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఆవిధంగా నిధులు విడుదల చేయకపోగా, వాటికి సంబంధంలేకుండా నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రజల నుండి పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై ఉంటుంది. కానీ పన్నులపై తీసుకునే నిర్ణయాల్లో మాత్రం వాటి ప్రమేయం లేకుండా చేస్తోంది. దీంతో నగర, పట్టణ, నగర

వీక్షణం

పంచాయతీ ప్రజలపై అదనంగా భారం పడుతోంది. ఉదాహరణకు విజయవాడ నగరపాలక సంస్థను తీసుకుంటే.... ప్రభుత్వ చర్యతో ప్రస్తుత ఆస్తి పన్నుపై అదనంగా కనీసం రూ.45 కోట్ల వరకు నగర ప్రజలపై భారం పడే అవకాశం ఉంది. విఎంసికి వివిధ రూపాల్లో ఇవ్వాల్సిన నిధులు రూ.657 కోట్లను పెండింగ్ పెట్టిన ప్రభుత్వం...పన్నుల భారాలకు మాత్రం ఉపక్రమించింది. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిధులు రూ.298 కోట్లు, ఎపి గ్రాంట్ రూ.132 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.196 కోట్లు, 14వ ఆర్థిక సంఘం రూ.6 కోట్లు, వృత్తి పన్ను రూపంలో రూ.25 కోట్ల మేర బకాయిలు విఎంసికి రావాల్సి ఉంది. వీటికితోడు నగరంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాల నుంచి ఆస్తి పన్నులు సక్రమంగా వసూలు కావడంలేదు. ఈనేపథ్యంలో విఎంసి ఆదాయానికి భారీగా గండిపడుతోంది. ఇది ఒక్క విఎంసి సమస్యేకాదు. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల దుస్థితిని తెలియజేస్తోంది. ఇలా ఒకవైపు స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన నిధులను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ, మరోవైపు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే గత ఏప్రిల్‌లో 15 శాతం మేర ఆస్తి పన్ను పెంచింది. ఇంకా మంచినీరు, డ్రైనేజీ ఛార్జీలతోపాటు ఇతర పలు రకాల పన్నుల భారాలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇవి చాలవన్నట్లు నివాస, వాణిజ్య, వ్యాపార భవనాలకు రీ సర్వే నిర్వహించి, ప్రస్తుత ఆస్తి పన్ను కనీసం 20 శాతం తగ్గకుండా పెంచాలని నిర్ణయించి అధికారులతో కార్యాచరణకు దిగింది. అయితే కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆస్తి పన్ను రీ సర్వే సర్క్యులర్‌ను రద్దు చేయాలని, ఏప్రిల్‌లో పెంచిన 15 శాతం ఆస్తి పన్నును నిలుపుదల చేయాలని, ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్ ప్రజల నుండి వస్తోంది. అంతేకాదు ఈ అంశాలపై చర్చించి వాటిని ఉపసంహరించుకొనేలా తీర్మానించి ప్రభుత్వానికి పంపేందుకు వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తాము ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిళ్లనూ, అటు కౌన్సిల్ బయటా సిపిఎం ఆందోళనలు నిర్వహిస్తోంది. ఈమేరకు విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మికి విజయవాడ నగర పాలక సంస్థలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ఇటీవల వినతిపత్రం కూడా అందజేశారు. అంతేగాక మేయర్ నేతృత్వంలో రాజకీయపార్టీల ప్రతినిధుల బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు రాయబారం నిర్వహించాలని సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఇలా ఒక్క సిపిఎం మాత్రమే కాదు... ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను అమలు చేయకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మిగిలిన రాజకీయ పార్టీల నేతలపైనా, ప్రతినిధులనైనా ఉంది. ఈమాత్రం స్పందించకపోతే ప్రజలకు అన్యాయం చేసిన వారుగా చరిత్రలో నిలిచిపోతారు.

- ఎం.బి.నాథన్

చదరంగం క్రీడా సంబరాలకు సన్నద్ధం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : చెస్ క్రీడా సంబరాలను విజయవాడ కానూరులోని స్కాట్స్‌పైన్ స్కూల్లో వారం రోజుల పాటు నిర్విరామంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ తెలిపారు. ఆంధ్రా చెస్ అసోసియేషన్, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, స్కాట్స్‌పైన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో చెస్ పోటీలు, కోచింగ్ క్యాంప్‌లు, చెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను స్కూల్‌లోని ఆమె ఛాంబర్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రతిమ మాట్లాడుతూ స్కూల్ నిర్వహించిన కోచింగ్ క్యాంప్ శనివారం ముగిసిందన్నారు. ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని జూన్ ఒకటో తేదీ ఆదివారం రాష్ట్ర స్థాయి పోటీలను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. జూన్ రెండు నుంచి ఆరో తేదీ వరకు గ్రాండ్ మాస్టర్ ఉచిత కోచింగ్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ చెస్ పోటీలకు అర్హత సాధించిన 100 మంది రాష్ట్ర క్రీడాకారులకు ఈ క్యాంప్ ద్వారా అత్యుత్తమైన శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు. శిక్షణ తీసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన ఏర్పాట్లు చేశామన్నారు. జూన్ మూడు, నాలుగు తేదీల్లో చెస్ స్కూల్ ట్రైనింగ్ ప్రోంగ్రాను నిర్వహిస్తున్నామని, దేశంలోనే టాప్ రేటింగ్ ఫిడే గ్రాండ్ మాస్టర్ తేజస్ బక్రి(గుజరాత్) చేత చెస్ క్రీడాకారులకు నైపుణ్యాలను మెరుగుపర్చే మెళకువలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.ఎం.ఫణికుమార్, స్కూల్ ఫిజికల్ డైరక్టర్ ఎన్.శివ, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరక్టర్ పి.రేణుక, కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ మేనేజర్‌లు ఎ.మణిరత్నం, పి.రవీంద్ర పాల్గొన్నారు.

చక్కని ప్రణాళికతో పోటీ పరీక్షల్లో విజయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పట్టుదల, ఆత్మవిశ్వాసం, చక్కని ప్రణాళికతో కృషి చేయడం ద్వారా పోటీ పరీక్షల్లో సులభంగా విజయం సాధించొచ్చని విశ్రాంత పోలీస్ అధికారి ఎం.సత్యనారాయణరావు అన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని శారద డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించేందుకుగాను శారదా ప్రొఫెషనల్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ సెంటర్‌ను శనివారం ఉదయం ప్రారంభించి విద్యార్థులకు ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ మాట్లాడుతూ, డిగ్రీ కోర్సు పూర్తయ్యేలోగానే ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం సాధించాలనే ఉద్దేశంతో శారద డిగ్రీ కళాశాల ప్రొఫెషనల్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తుందని తెలిపారు. బ్యాంకు పరీక్షలు, రైల్వే, ఎస్ఎస్సీ, నాబార్డు, గ్రూపు పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో శిక్షణా తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణా తరగతులు శారద డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర డిగ్రీ కళాశాల విద్యార్థులు కూడా వారికి అనువైన విధంగా ఎంపిక చేసిన బ్యాచ్‌లలో శిక్షణ తీసుకోవచ్చని

స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న యాజమాన్యం

పేర్కొన్నారు. ఇతర డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిక్షణా కాలం నాలుగు నెలలు ఉంటుందన్నారు. ఎ.సిక్లాస్ రూమ్‌లతో పాటు ప్రతిరోజూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ల్యాబ్, లైబ్రరీ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ నిపుణులచే రూపొందించిన పోటీ పరీక్షల పుస్తకాన్ని అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ బి.వరప్రసాద్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వరశర్మ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్, కౌన్సిలర్ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

అండర్ 15 క్రికెట్ జట్టులో పేట విద్యార్థి హరిణి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా అండర్ 15 బాలికల జట్టుకు జగ్గయ్యపేట పట్టణంలో నాగార్జున హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న గుంజ హరిణి వికెట్ పేపర్, బ్యాట్స్ ఉమెన్‌గా ఎంపికైంది. మే 15వ తేదీ నుండి జరిగిన జిల్లా ఎంపికలో ప్రతిభ కనబరిన కారణంగా కృష్ణాజిల్లా సెక్రెటరీ రవీంద్ర చౌదరి హరిణిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. హరిణి తండ్రి గుంజ వెంకట గురువులు తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. హరిణి 2 సంవత్సరాల నుండి పట్టణంలోని జీవీజే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో డివిసాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ సి ఏ కేడీసీఏ క్రికెట్ శిబిరంలో శిక్షణ తీసుకుంటుంది. ఆమె ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఆమెకు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.